## మూడు గంటల కరెంట్‌తో తిప్పలు తప్పవు



నెల్లికుదురు : సీఎం కేసీఆర్ పుణ్యమాని 24 గంటల కరెంట్‌తో రైతులందరం ఆనందంగా ఉన్నాం. ఆడుతూ, పాడుతూ పంటలు పండించుకుంటున్నాం. పైసలు సంపాదించుకుంటున్నాం. 3 గంటల కరెంట్ ఇస్తామంటున్న కాంగ్రెస్ పాలకులు వస్తే మాకు ముప్పతిప్పలు తప్పవు. నాడు కరెంట్ కోసం కండ్లు కాయలు కాసేలా ఎదురు చూసేటోళ్లం. ఇప్పుడు 24 గంటలు స్టాటర్‌లో కరెంట్ బోర్లలో నీళ్లు చూస్తున్నాం. ఇప్పుడు పొలాల దగ్గరకు వెళ్తే పచ్చని పైరుతో హాయిగా అక్కడే ఉండాలనిపిస్తున్నది. ఇంటికి కూడా రావాలనిపిస్తలే. ఇక 3 గంటల కరెంటైతే బీడు వారిన భూములను, ఎండిపోయిన పంట పొలాలను చూస్తూ గుండె తరుక్కుపోయే దుస్థితి వస్తది. మూడు గంటల కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ మాకొద్దు.

*–గుగులోత్ సుందర్, రైతు, వస్రాం తండా*

## ధరణితోనే రైతులకు కొండంత భరోసా



కొత్తగూడ: ధరణితోనే రైతులకు కొండంత భరోసా. మా భూములకు భద్రంగా కూడా ఉంది. ధరణి లేకుండా ఇష్టారాజ్యంగా భూములను ఎవల పేరున పడితో వాళ్ల పేరుతో మార్పిడి క్షణంలో జరిగిపోతుంది. దీంతో రైతులు భూముల కోసం గొడవలు, పంచాయితీలు పెరిగిపోతాయి. సీఎం కేసీఆర్ ధరణి తేవడంతో మా భూములు ఎలాంటి అన్యాక్రాంతం కాకుండా ఉన్నాయి. వారసులు, కుటుంబ సభ్యుల పేరు మీద సులభంగా మారుతున్నాయి. గతంలో అయితే భూములు మార్చేందుకు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి. ప్రతి ఒక్క అధికారికి పైసలిస్తేనే పని అయ్యేది. కేసీఆర్ పుణ్యమాని ధరణి తేవడంతో ఇప్పుడిప్పుడే సంతోషంగా ఉన్నాం. మాకు ధరణి ఉండాలి. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం రావాలి.

*–బానోత్ రవీందర్, రైతు, ముస్మీతండా, కొత్తగూడ*





బేతోలులో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## కేసీఆర్ పాలనలోనే ముస్లింల అభివృద్ధి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 24: సీఎం కేసీఆర్ పాలనలోనే ముస్లింలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారని బీఆర్‌ఎస్ బేతోలు గ్రామ కార్యదర్శి షేక్ ఖాదర్ బాబా అన్నారు. శుక్రవారం గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో మసీదు వద్ద ముస్లింలకు మ్యానిఫెస్టోను వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పాలకులు ముస్లింలను ఏమాత్రం పట్టించు కోలేదని, సీఎం కేసీఆర్ ప్రతి ముస్లిం కాలనీకి సీసీ రోడ్డు వేశారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపారని, ప్రతి ఒక్కరూ బీఆర్‌ఎస్‌కు అండగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మైనార్టీ అధ్యక్షుడు షేక్ యూసుఫ్, జావిద్, ఫిరోజ్, ఇమ్రాన్, ఆఫ్రిద్, యాకూబ్, ఖాజా, జానీ, హైమద్, రఫీ పాల్గొన్నారు.

### *గంగారంలో ముమ్మర ప్రచారం*

గంగారం: బీఆర్‌ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరతూ మండలంలోని బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం ముమ్మరంగా ప్రచారం చేశారు. పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లోడు వెంకన్న ప్రతి ఇంటికీ వెళ్లి మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్‌కు అండగా నిలవాలన్నారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాని కోరారు. లక్ష్మయ్య, బాబు, సమ్మయ్య, నర్సింహారావు, బాలు, సూరయ్య పాల్గొన్నారు.



కోమట్లగూడెంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

## 'శంకర్ నాయక్‌కే మా మద్దతు'

### *దళిత ఐక్య సంఘాల నాయకులు*

మహబూబాబాద్, నవంబర్ 24: బీఆర్‌ఎస్ మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌కే తమ మద్దతు ఉంటుందని దళిత ఐక్య సంఘాల నాయకులు స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని ఓసీ క్లబ్‌లో నిర్వహించి ప్రత్యేక సమావేశంలో వారు కారు గుర్తుకే ఓటు వేస్తామని నిర్ణయించుకున్నారు. దళితుల అభివృద్ధికి కేసీఆర్ ఎంతో కృషి చేశారని, మూడో సారి గెలిపిస్తే దళితుల అభ్యున్నతికి మరింత దోహదం చేస్తారని నమ్మకం ఉందని వెల్లడించారు. కార్యక్రమంలో కోంఢ్ర ఎల్లయ్య, తప్పెట్ల వెంకన్న, ఇనుగుర్తి సుదాకర్, దర్శనం రామకృష్ణ, పొన్నాల యుగేంధర్, మందుల రఘు, బొల్లం శ్రీనివాస్, సీహెచ్ వెంకటేశ్, బందెల మహేశ్, సిరిపురం సురేశ్ పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలుపుతూ నినాదాలు చేస్తున్న సంఘాల నాయకులు

# బీఆర్‌ఎస్‌తోనే సుస్థిర అభివృద్ధి

- కాంగ్రెస్, బీజేపీ మోసపూరిత, గ్యారెంటీ లేని హామీలు నమ్మొద్దు
- ఆ రెండు పార్టీలకు ఓటేస్తే రాష్ట్రంలో కరెంటు ఖతమే..
- పార్టీ మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్



ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

ఇనుగుర్తి, నవంబర్ 24: స్వరాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్‌ను ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని పార్టీ మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్ననాగారంలో బండారి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు బతుకమ్మలు, మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే బీఆర్‌ఎస్ లక్ష్యమని, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కేసీఆర్ అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ 46 సంవత్సరాలు పాలించినా ఎలాంటి అభివృద్ధి చేయలేదని, ప్రజలను ఓటుఅడిగే హక్కు వారికి లేదన్నారు. అబద్ధపు హామీలు, మోసపూరిత ప్రకటనలతో మళ్లీ కాంగ్రెస్, బీజేపీ నాయకలు వస్తున్నారని వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ తొమ్మిదిన్నరేండ్లలోనే రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారన్నారు. రైతులకు రైతుబంధు, రైతు బీమా, వృద్ధులకు ఆసరా పింఛన్లు, వికలాంగుల పింఛన్లు, గృహలక్ష్మి, బీసీ బంధు, దళిత బంధు, కంటి వెలుగు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలతో పేదల హృదయాల్లో నిలిచారన్నారు. మరోసారి బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తే మ్యానిఫెస్టోలో పొందుపర్చినట్లు రైతు బంధు ఎకరానికి రూ.16వేలు, పేద మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకంతో రూ.3వేలు, రూ.400కే వంటగ్యాస్, రైతు బీమా తరహాలో ప్రతి కుబుంబానికి రూ.5లక్షల బీమా, కేసీఆర్ ఆరోగ్యరక్ష ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 15లక్షల పరిమితి, తెల్లరేషన్ కార్డు ఉన్న వారికి సన్నబియ్యం, ఆసరా పెన్షన్లు రూ.5,016, దివ్యాంగులకకు రూ. 6,016 కు పెంపు, అగ్రవర్ణ పేదలకు గురుకులాలు ఏర్పాటు చేస్తారని వివరించారు. మరో సారి కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారీతో గెలిపించి రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పాటుకు కృషిచేయాలని కోరారు. ప్రచారంలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, జడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పరిపాటి వెంకట్‌రెడ్డి, తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కసిరబోయిన విజయ్‌యాదవ్, సర్పంచ్ గాయపు జయపాల్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బైరు కొమురయ్య, పార్టీ గ్రామ అధ్యక్షుడు మద్దెల సుధాకర్, ఉపాధ్యక్షుడు సీ సురేశ్, ప్రధాన కార్యదర్శి సీ యాకూబ్, గ్రామ ప్రచార కమిటీ చైర్మన్ బీ భద్రయ్య, సీనియర్ నాయకులు బీ ముత్తయ్య, వీ కొండయ్య, బీ బాలాజీనాయక్, లచ్చునాయక్, పీ వెంకన్న, ఎం కర్ణాకర్, జీ నీలమ్మ, యూత్ నాయకులు వీ సందీప్, యూ అనిల్ యాదవ్, బీ వినయ్, బీ శరత్‌బాబు, కే నాగేందర్, డీ అశోక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బతుకమ్మలతో శంకర్‌నాయక్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు

## బీఆర్‌ఎస్‌లో 50 కుటుంబాలు చేరిక



గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న హరీశ్‌నాయక్

ఇనుగుర్తి, నవంబర్ 24: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ అనేక పథకాలు అందిస్తున్నారని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ జాటోత్ హరీశ్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకూ వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ మళ్లీ అధికారంలోకి వస్తే అందించబోయో మ్యానిఫెస్టో కరపత్రం అందించి ఓటు అభ్యర్థించారు. అనంతరం స్థానిక కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన వారు సుమారు 50 మంది బీఆర్‌ఎస్‌లో చేరగా, వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి భవిష్యత్‌లో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. కేసీఆర్ అందిస్తున్న పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరామన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి, సర్పంచులు దార్ల రామ్మూర్తి, మామిడి శోభన్, ఉపసర్పంచ్ గుండ్రపెల్లి దేవేందర్, గ్రామ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి గండు నాగన్న, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఓటు వజ్రాయుధం

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 24 : ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం వంటిదని టౌన్ ఎస్సై విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని గాదె రుక్మారెడ్డి హైస్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఓటు అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ ఒటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఓటింగ్‌లో పాల్గొనే విధంగా చైతన్యం చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కమ్మగాని కృష్ణామూర్తి, రీనా గోపి, రజితా మాదవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పాలనలోనే తండాల్లో అభివృద్ధి

కేసముద్రం, నవంబర్24: కేసీఆర్ పాలనలోనే తండాలు అభివృద్ధి చెందాయని జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. శంకర్‌నాయక్‌ను మరోసారి గెలిపించాలని కోరుతూ మండలంలోని బిచ్చానాయక్ తండాలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పాలకులు గిరిజనులకు ఇచ్చిన హామీలను విస్మరించారని, కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించారన్నారు. రూ. వేలకోట్లతో తండాల్లో బీటీ, సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు నిర్మించారని, గిరిజనుల అభివృద్ధి కోసం 10 శాతం రిజర్వేషన్ కల్పించారని వివరించారు. పేదల అభివృద్ధికి కృషి చేస్తున్న కేసీఆర్‌కు మరో సారి అండగా ఉండాలన్నారు. పట్టణ అధ్యక్షుడు గుగులోత్ వీరునాయక్, రవీందర్, రవినాయక్, స్వాతి, హరి, నరేశ్, సురేశ్ పాల్గొన్నారు.



మ్యానిఫెస్టో పత్రాలు పంచుతున్న శ్రీనాథ్‌రెడ్డి, వీరునాయక్